www.prajasakti.com

ప్రజాశక్తి

శనివారం 6 జనవరి 2024

5

తూర్పుగోదావరి



నేడు పడాల శత జయంతి

రాజమహేంద్రవరం : కేంద్ర సాహిత్య అకాడమీ, ఆంధ్రప్రదేశ్ అభ్యుదయ రచయితల సంఘం తూర్పుగోదావరి జిల్లా శాఖ సంయుక్త ఆధ్వర్యంలో స్వాతంత్ర్య సమరయోధులు శతాధిక గ్రంథకర్త పడాల రామారావు శతజయంత్యుత్సవాన్ని శనివారం రాజమహేంద్రవరం ఎస్‌కెవిటి డిగ్రీ కళాశాలలో జరుగుతుందని అరసం జిల్లా అధ్యక్షులు పడాల వీరభద్రరావు తెలిపారు. ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ పాఠశాల విద్యా నియంత్రణ, పర్యవేక్షణ కమిషన్ చైర్మన్ ఆశపు రామలింగేశ్వరరావు, కలెక్టర్ కె.మాధవీలత, రుడా చైర్మన్ రౌతు సూర్యప్రకాశరావు, విశ్రాంత పోస్ట్ మాస్టర్ జనరల్ ముత్యాల వెంకటేశ్వర్లు, కేంద్ర సాహిత్య అకాడమీ తెలుగు సలహా మండలి సభ్యుడు మందలపర్తి కిశోర్, అరసం జాతీయ అధ్యక్షులు పెనుగొండ లక్ష్మీనారాయణ, అరసం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వల్లూరు శివప్రసాద్, జిల్లా గౌరవ అధ్యక్షులు డాక్టర్ కర్రి రామారెడ్డి, రుద్రరాజు ఫౌండేషన్ చైర్మన్ ఆర్. వి. సూర్యనారాయణరాజు తదితరులు పాల్గొంటారు.

మహనీయుల బాటలో పయనించాలి

తెలుగు ప్రపంచ మహాసభలో

హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్‌ బి.కృష్ణమోహన్

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

తెలుగు, తెలుగుజాతి అభివృద్ధికి ఎంతో మంది మహనీయులు కృషి చేశారని, వారి బాటలో అందరూ నడవాలని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బి.కృష్ణమోహన్ అన్నారు. ఆంధ్ర సారస్వత పరిషత్, చైతన్య విద్యాసంస్థల సంయుక్త ఆధ్వర్యంలో గైట్ ఇంజినీరింగ్ కళాశాలలో జరుగుతున్న త్రిదిన అంతర్జాతీయ తెలుగు మహాసభలో భాగంగా రాజరాజ నరేంద్ర వేదికపై నిర్వహించిన పూర్ణకుంభ అవార్డుల ప్రదానోత్సవంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుజాతికి ఎందరో మహనీయులు అంకితభావంతో, సేవాభావంతో పనిచేశారన్నారు. అదే విధంగా మనమందరం పనిచేసి రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి పాటుపడాలని ఉద్బోధించారు.

గైట్ కళాశాల ప్రాంగణంలో రాజరాజ నరేంద్ర వేదికపై విశాఖ శారదా పీఠం అధిపతి స్వరూపానందేంద్ర మహాస్వామి జ్యోతి ప్రజ్వలన చేసి మహాసభను ప్రారంభించారు. రామ్ మాధవ్, మాజీ ఎంపీ కనుమూరి బాపిరాజు, మాజీ మంత్రి మల్లాడి కృష్ణారావు, మహామహోపాధ్యాయ విశ్వనాథ గోపాలకృష్ణ, పద్మవిభూషణ్ డాక్టర్ యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ పాల్గొన్నారు. అనంతరం ఆంధ్ర సారస్వత పరిషత్ అధ్యక్షులు గజల్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో చైతన్య విద్యా సంస్థల అధినేత డాక్టర్ కెవివి.చైతన్యరాజు అధ్యక్షత ప్రారంభోత్సవ సభ నిర్వహించారు. ఛత్తీస్‌గఢ్ గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ భాష ప్రాముఖ్యను వివరించారు. ఆంధ్ర సారస్వత పరిషత్ అధ్యక్షులు గజల్ శ్రీనివాస్ మాట్లాడుతూ తెలుగు భాషలోని మాధుర్యాన్ని అందరూ అర్థం చేసుకోవాలన్నారు. తెలుగుభాషపై పట్టు సాధిస్తే ఇతర భాషలపై కూడా పట్టు వస్తుందన్నారు. అనంతరం రాజ్యసభ సభ్యుడు సినీ రచయిత విజయేంద్రప్రసాద్, కవి అందెశ్రీ, జెఎన్‌టియుకె విసి ప్రసాదరావు, ఎపి ఫైబర్ నెట్ కార్పొరేషన్ చైర్మన్ గౌతమ్ రెడ్డి, పారిశ్రామిక వేత్త వర్మ, అష్టావధాని బులుసు అపర్ణ తదితరులు మాట్లాడారు.



సాంస్కృతిక ప్రదర్శన



మాట్లాడుతున్న గరికపాటి

తెలుగు వారసత్వాన్ని భవిష్యత్ తరాలకు అందించాలి

మహోన్నత చరిత్ర గల తెలుగువారి వారసత్వాన్ని భవిష్యత్ తరాలకు కూడా అందించాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని మాజీ ఉప సభాపతి మండలి బుద్ధ ప్రసాద్ అన్నారు. మహాసభలో ఆయన మాట్లాడారు. తెలుగు భాష, జాతి అనేక సవాళ్ల ఎదుర్కొంటున్న తరుణంలో విద్యార్థులకు తెలుగుజాతి ప్రతిభను, చైతన్యాన్ని పరిచయం చేయడం అభినందనీయమన్నారు. ఏదేమైనా ప్రాథమిక విద్యాబోధన తెలుగులోనే సాగాలన్నారు. రాజమహేంద్రవరంలో సాంస్కృతిక వారసత్వం పుణికిపుచ్చుకున్న వారు ఎంతోమంది ఉన్నారని, అందుకే ఇది సాంస్కృతిక రాజధాని అయ్యిందన్నారు. సినీ రచయిత తనికెళ్ల భరణి మాట్లాడుతూ ఇంతమంది గొప్ప తెలుగువారి వారసులను ఒకే వేదికపైకి రప్పించి పురస్కారాలు అందించడం అభినందనీయమన్నారు.

ఘనంగా పూర్ణకుంభ పురస్కారాల ప్రదానం

అనంతరం తెలుగుజాతికి సేవలందించిన వివిధ రంగాల ప్రముఖుల వారసులు అలాగే వివిధ రంగాల్లో సేవలందిస్తున్న ప్రముఖులకు పూర్ణ కుంభ పురస్కారాలతో జస్టిస్ కృష్ణమోహన్, పద్మభూషణ్ యార్లగడ్డ లక్ష్మీప్రసాద్, ఆచార్య కొలకలూరి ఇనాక్, ఎపి ఫైబర్ నెట్ కార్పొరేషన్ చైర్మన్ గౌతమ్ రెడ్డి చేతులమీదుగా అందజేశారు. తరిగొండ వెంగమాంబ, కవి మొల్ల, తిక్కన సోమయాజులు, డొక్కా సీతమ్మ, పరవస్తు చిన్నయ సూరి, గుర్రం జాషువా, మధునాపంతుల్ల సత్యనారాయణ శాస్త్రి, పెద్దింటి దీక్షిత్ దాసు, ఘంటసాల వెంకటేశ్వర రావు, మండలి వెంకట కృష్ణారావు, సాలూరి రాజేశ్వరరావు, పిబి.శ్రీనివాస్, జంధ్యాల, జమునా రాయలు, బాపు, తదితరుల వారసులు పురస్కారాలు స్వీకరించారు. అలాగే విశ్వనాథ గోపాలకృష్ణ, దాట్ల బుచ్చి వెంకట పతిరాజు, జిత్ మోహన్ మిత్రా ఎర్రాప్రగడ రామకృష్ణ, కూచిబొట్ల ఆనంద్, రసరాజు, బాదం బాలకృష్ణ, వంశీ రామరాజు, చెరుకువాడ రంగసాయి, తనికెళ్ల భరణి, గౌతమీ గ్రంథాలయం, నన్నయ భట్టారక పీఠం, చింతలూరు ఆయుర్వేద ఫార్మశీ ప్రతినిధులు పురస్కారాలు అందుకున్నారు.

రాజానగరం ఎమ్మెల్యే జక్కంపూడి రాజా, కె.శశివర్మ, మంతెన కేశవరాజు, సత్యనారాయణ రాజు మాస్టారు, తెలుగు మహాసభల సమన్వయ కర్త సునంద రమేష్, సలహా మండలి సభ్యులు టీవీఎస్ సాయిబాబా , ఆంధ్రసారస్వత పరిషత్ ముఖ్య సలహా దారులు కె. రామ్‌ప్రసాద్ , శతావధాని కడిమెళ్ళ వరప్రసాద్, ధవేజీ, కోట్ల కనకేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

అవధానం తెలుగువారికే సొంతం

తెలుగు వారికి మాత్రమే సొంతమైన ప్రక్రియ అవధాన ప్రక్రియ అని పద్మశ్రీ డాక్టర్ గరికపాటి నరసింహారావు అన్నారు. నన్నయ వేదికపై అవధాన సాహిత్య సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. అవధానం బ్రహ్మవిద్య కాదు. శబ్దబ్రహ్మ విద్య అని అన్నారు. తిరుపతి వేంకటకవులు ఊరేగించి తిప్పిన మహావిద్య అవధానం అని ఆయన గుర్తుచేశారు. కడిమెళ్ల వరప్రసాద్ అధ్యక్షత వహించగా, ఫ్యూచర్ కిడ్స్ స్కూల్ డైరెక్టర్ యేలేటి రవిబాబు గౌరవఅతిథిగా పాల్గొన్నారు. పాలపర్తి శ్యామలానంద ప్రసాద్, కోట వెంకట లక్ష్మీనరసింహం, తాతా సందీప్, డా ధూళిపాళ మహాదేవమణి వక్తలుగా పాల్గొన్నారు. సినీ రచయిత విజయేంద్రప్రసాద్, పద్మభూషణ్ యార్లగడ్డ లక్ష్మీప్రసాద్, సినీ రచయిత సిరాశ్రీ, ఇతర అవధానులు, పండితులు హాజరయ్యారు. పద్య కవిత, గద్య కవిత సదస్సులు కూడా జరిగాయి.



వివిధ వేషధారణల్లో విద్యార్థులు

ఉత్సాహంగా బాలోత్సవం

ప్రజాశక్తి -దేవరపల్లి

దేవరపల్లిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాలోత్సవం శుక్రవారం ఉత్సాహంగా ప్రారంభమైంది. ఎంపిపి కెవికె.దుర్గారావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. బాలోత్సవ కమిటీ అధ్యక్షుడు బలుసు సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎంఇఒ తిరుమల దాసు జాతీయ పతాకావిష్కరణ చేశారు, అనంతరం ఎంఎల్‌సి షేక్ సాబ్జీ, జ్యోతిరావు పూలే చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. బాలోత్సవం కమిటీ గౌరవాధ్యక్షులు కేసిరాజు సీతారామయ్య బాలోత్సవ పతాకాన్ని ఆవిష్కరించారు. హేలాపురి బాలోత్సవ అధ్యక్షుడు ఆలపాటి నాగేశ్వరరావు ప్రారంభోపన్యాసం చేశారు. బలుసు విజయలక్ష్మి బాలోత్సవాల కోసం రూ.25వేలన విరాళంగా ఇచ్చారు.

తొలిరోజు కోలాటం, విచిత్ర వేషధారణ, జాతీయ గీతాల ఆలాపన, ఏకపాత్రాభినయం, మట్టి బొమ్మల తయారీ వంటి 36 విభాగాల్లో పోటీలు నిర్వహించారు. అలాగే 3,4,5 తరగతుల విద్యార్థులకు పరుగు పోటీలు, కబడ్డీ నిర్వహించారు. పలు పాఠశాలలకు చెందిన విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. పాల్గొన్న విద్యార్థులందరికీ ప్రశంసా పత్రాలు, విజేతలుకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలోఉండవల్లి కృష్ణారావు, యు.శంకరుడు, ఎ.సుభాష్‌చంద్రబోస్, ఎన్.రామా రావు, కె.సత్యనారాయణ, పి.రామారావు, హెచ్ఎంలు యల్లపు పైడియ్య, బి.శ్రీలక్ష్మి, ఎంఇఒ-2 అప్పారావు, హేలాపురి బాలోత్సవకమిటీ కార్యదర్శి జివిఎల్.నరసింహారావు, గోదావరి బాలోత్సవ కమిటీ కార్యదర్శి తులసి, బండి సూర్యప్రకాశరావు, మాధవరపు వెంకటేశ్వరరావు, డివైఎఫ్ఐ నాయకులు వినాయక్, సిఐటియు నాయకుల భగత్ తదితరులు పాల్గొన్నారు.

పోటీ కార్మికులను తీసుకోవడం తగదు

ప్రజాశక్తి-కొవ్వూరు

సమస్యల పరిష్కారం కోసం తాము సమ్మె చేస్తుంటే అధికారులు పోటీ కార్మికులను తీసుకొచ్చి పనులు చేయించడం తగదని మున్సిపల్ కార్మిక నాయకులు అన్నారు. అధికారుల తీరును వారు విమర్శించారు. 30 ఏళ్లుగా కార్మికులుగా పనిచేస్తున్నా నేటికీ రూ.15వేలు వేతనం కూడా రావట్లేదన్నారు. కుటుంబ పోషణ భారం కావడంతో కనీస వేతనం అడుగుతున్నామని తెలిపారు. తమకు ప్రజలు అండగా ఉండాలన్నారు. తమకు పోటీగా కార్మికులు రావడం తగదన్నారు. చెత్తసేకరణకు అనుభవం లేని డ్రైవర్‌ను తీసుకొచ్చాని, రద్దీగా ఉండే ప్రాంతాలో డ్రైవింగ్ తెలియని వ్యక్తితో ఎలా పనిచేయిస్తారని తెలిపారు. దీంతో కార్మికులు అతన్ని అడ్డుకున్నారు. విషయం తెలుసుకున్న కమిషనర్ కార్మికులను తన కార్యాలయానికి పిలిపించారు. పనులు చేసేవారిని అడ్డుకుంటే పోలీసులకు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. కమిషనర్ తీరుపై కార్మిక సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేశాయి. కార్మికులను బెదిరించడం తగదన్నారు. హామీలు అమలు చేసే వరకూ సమ్మెను కొనసాగిస్తామని స్పష్టం చేశారు. పోటీ కార్మికులు సహకరించాలని కోరారు.

ఎరువుల ధరలు తగ్గించాలని వినతి

ప్రజాశక్తి - చాగల్లు

ఎరువులు ధరలు తగ్గించాలని కౌలు రైతు సంఘం నాయకులు తహశీల్దార్ కె.రాజ్యలక్ష్మికి శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా తూర్పుగోదావరి జిల్లా రైతు సంఘం కన్వీనర్ గారపాటి వెంకటసుబ్బారావు మాట్లాడుతూ కౌలు రైతులు ఇప్పటికే అధిక కౌలు ఇస్తూ నానా ఇబ్బందులు పడుతున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వ విధానాలతో కాంప్లెక్స్ ఎరువుల ధరలు రోజురోజుకూ పెరిగిపోతున్నాయన్నారు. గత సీజన్‌లో బస్తా కాంప్లెక్స్ ఎరువు ధర రూ.1,500 ఉండగా ప్రస్తుతం రూ.1,700 అయ్యిందన్నారు. మిచౌంగ్ తుపాను కారణంగా నష్టపోయిన రైతులకు నేటికీ పంట నష్టపరిహారం అందలేదన్నారు. నష్టపరిహారం అందించాలని, ఎరువుల ధరలను తగ్గించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతు సంఘం మండల అధ్యక్షుడు రామనాథ మురళీకృష్ణ, తోలేటి గన్నయ్య, ఎస్.రాము, పి.పల్లంరాజు, కె.బుద్ధుడు, జె.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

భూ రీసర్వేపై గ్రామసభ

ప్రజాశక్తి - చాగల్లు

వైఎస్ఆర్ జగనన్న శాశ్వత భూ హక్కు, భూ రక్ష పథకంపై అవగాహన కల్పించేందుకు చాగల్లు పంచాయతీ వద్ద శుక్రవారం గ్రామ సభ నిర్వహించారు. సర్పంచ్ ఉన్నమట్ల మనశ్శాంతి అధ్యక్షతన జరిగిన ఈ సభలో తహశీల్దార్ కె.రాజ్యలక్ష్మి మాట్లాడారు. వైఎస్ఆర్ జగనన్న శాశ్వత భూహక్కు, భూ రక్ష పథకంలో భాగంగా సర్వే ఇంకా కొన్ని గ్రామాల్లో జరగాల్సి ఉదన్నారు. అందులో భాగంగా చాగల్లు గ్రామంలో రీసర్వే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దీనికి రైతులు అందరకూ సహకరించాలన్నారు. రీ సర్వేపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఎల్.రవికుమార్, సచివాలయ సిబ్బంది, సర్వేయర్లు, విఆర్ఒలు, విఆర్ఎలు పాల్గొన్నారు. అనంతరం సచివాలయం-1 పరిధిలో డస్ట్ బిన్స్ పంపిణీ చేశారు.

అంగన్‌వాడీలకు పెరుగుతున్న మద్దతు

25వ రోజుకు నిరవధిక సమ్మె

ప్రజాశక్తి - యంత్రాంగం

సమస్యల పరిష్కారం కోసం నిరవధిక సమ్మెకు దిగిన అంగన్‌వాడీలకు రోజురోజుకూ ప్రజల మద్దతు పెరుగుతోంది. వివిధ పార్టీలు, ప్రజా, కార్మిక సంఘాల నాయకులు సమ్మె శిబిరాలను సందర్శించి వారికి మద్దతు తెలుపుతున్నారు. **రాజమహేంద్రవరం** సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద సమ్మె శిబిరాన్ని కొనసాగించారు. హామీలు అమలు చేయాలని, ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణిని విడనాడాలని నినదించారు. వీరి సమ్మెకు పేపర్‌మిల్లు కార్మికులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడారు. 25 రోజులుగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వం స్పందించకపోవడం దారుణమన్నారు. సమ్మెలో పాల్గొన్న అంగన్‌వాడీలను బెదిరింపులకు పాల్పడటం తగదన్నారు. సమస్యలను పరిష్కరించకుండా ఉద్యమాన్ని అణిచివేయాలని చూస్తే ఊరుకోబోమన్నారు. హామీలను అమలు చేసే వరకూ సమ్మెను విరమించేది లేదని స్పష్టం చేశారు. ప్రభుత్వం స్పందించకుంటే ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామన్నారు. **చాగల్లు** తహసీల్దార్ కార్యాలయం వద్ద సమ్మెను కొనసాగించారు. వీరికి రైతు, కౌలు రైతు సంఘం నాయకులు మద్దతు తెలిపారు జిల్లా రైతు సంఘం కన్వీనర్ గారపాటి వెంకటసుబ్బారావు, కౌలు రైతు సంఘం మండల అధ్యక్షుడు రామనాథ మురళీకృష్ణ మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో పి.విజయకుమారి, కె.లక్ష్మి, కె.దమయంతి, ఎ.శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు. **గోకవరం** తహశీల్దార్ కార్యాలయం వద్ద అంగన్‌వాడీలు చేపట్టిన నిరవధిక సమ్మె శుక్రవారం నాటికి 25వ రోజుకి చేరుకొంది. యుటిఎఫ్ మండల నాయకులు, జిల్లా కార్యదర్శి నాగభూషణం హాజరై మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం.మాలతి, భాస్కరం, విజయకుమారి తదితరులు పాల్గొన్నారు. **తాళ్లపూడిలో** భోగి పిడకలు తయారు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అన్ని గ్రామాలకు చెందిన అంగన్‌వాడీలు పాల్గొన్నారు. **ఉండ్రాజవరంలో** తహశీల్దార్ కార్యాలయం వద్ద సమ్మె శిబిరాన్ని కొనసాగించారు. పశ్చిమగోదావరి జిల్లా సిఐటియు నాయకులు గుండుమేను జగన్నాథం హాజరై మద్దతు తెలిపారు. అంగన్‌వాడీల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలన్నారు. ఎన్నికల సమయంలో తెలంగాణా కంటే వేయి ఎక్కువ ఇస్తామన్న హామీని అమలు చేయాలని కోరుతుంటే ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం తగదన్నారు. ఇప్పటికైనా స్పందించి వెంటనే సమ్మెను విరమింపజేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.



తాళ్లపూడిలో భోగి పిడకలు చేస్తూ నిరసన తెలుపున్న అంగన్‌వాడీలు



ఉండ్రాజవరంలో మద్దతు తెలుపుతున్న సిఐటియు నాయకులు




గోకవరంలో మద్దతు తెలుపుతున్న యుటిఎఫ్ నాయకులు



చాగల్లులో మద్దతుగా పాల్గొన్న రైతు, కౌలు రైతు సంఘం నాయకులు

కార్టూ'నిజం'



ఘనంగా సావిత్రిబాయిపూలే జయంతి

ప్రజాశక్తి - సీతానగరం

సావిత్రిభాయి పూలే జయంతి సందర్భంగా నేటి మహిళల సాధికారతకు పునాది వేసిన భారతీయ మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి భాయి పూలే అని పలువురు వక్తలు పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆధ్వర్యంలో వెదుళ్లపల్లి జడ్‌పి ఉన్నత పాఠశాలలో మహిళా ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహించారు. జిల్లా కార్యదర్శి శ్రీమణి అధ్యక్షతన పలువురు మాట్లాడారు. మహిళా విద్యకోసం జీవితాన్ని త్యాగం చేసిన భారతీయ మొదటి మహిళా ఉపాధ్యాయురాలు, సంఘసంస్కర్త సావిత్రిభాయి పూలే అని కొనియాడారు. ఆమె చిత్రపటానికి జ్యోతి ప్రజ్వలన చేసి, పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులకు జ్ఞాపికలు అందించారు. ఈ కార్యక్రమంలో కెఎన్ఎంఎ.కుమారి, రమాదేవి, గీత, ఎంఎస్‌వి.సుబ్బలక్ష్మి, ఎస్.సుబ్బలక్ష్మి, విజయలక్ష్మి, ఆర్‌పి.దేవవాణి, యుటిఎఫ్ మండల అధ్యక్ష, కార్యదర్శులు జిఎల్.సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి ఆర్.పాపారావు, కార్యవర్గ సభ్యులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



సావిత్రిబాయి పూలేకి నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు

పారిశుధ్య సిబ్బందికి సహకరించాలి

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

చెత్తను ఎక్కడపడితే అక్కడ పారేయకుండా పారిశుధ్య సిబ్బందికిచ్చి సహకరించాలని సూర్యారావుపాలెం సర్పంచ్ మెండే లలిత కుమారి ప్రజలకు సూచించారు. శుక్రవారం గ్రామ పరిశుభ్రత కార్యక్రమంలో భాగంగా పలు ప్రాంతాల్లో డ్రెయినేజీల్లో చెత్త తొలగింపును చేపట్టారు. ఈ పనులను ఆమె పర్యవేక్షించారు. ప్లాస్టిక్ కవర్లు, వస్తువులను డ్రెయినేజీల్లో పడేయడంతో పూడుకు పోతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ నందిన శ్రీనివాస్, నాయకులు మెండే శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి వై.బాలకృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

'పేదల పొట్టగొట్టిన ఘనత జగన్‌దే'

ప్రజాశక్తి - గోపాలపురం

అన్నక్యాంటీన్లను నిర్వీర్యం చేసి పేదల పొట్టగొట్టిన ఘనత సిఎం జగన్‌కే దక్కుతుందని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి మద్దిపాటి వెంకటరాజు అన్నారు. శుక్రవారం గోపాలపురం చెక్ పోస్ట్ సెంటర్ వద్ద జగన్నాథపురం గ్రామానికి చెందిన టిడిపి నాయకులు పసుమర్తి రాఘవచౌదరి ఆర్థిక సాయంతో పేదలకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా మద్దిపాటి మాట్లాడారు. నేడు రాష్ట్రంలో అరాచక పాలన జరుగుతుందన్నారు. టిడిపి హయాంలో పేదల కడుపునింపేందుకు అన్న క్యాంటీన్ ఏర్పాటు చేశారన్నారు. జగన్ వాటిని నిర్వీర్యం చేశారన్నారు. గోపాలపురం మండలంలో 72 వారాలుగా ఉచితంగా పేదలకు అన్నం అందిస్తున్న నాయకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు సత్యనారాయణ, గ్రామ కమిటీ అధ్యక్షులు శ్రీధర్, శ్రీనివాసరావు, దొరబాబు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



ట్యాబ్‌లను అందిస్తున్న సర్పంచ్‌లు

విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణీ

ప్రజాశక్తి - కడియం

మండలంలోని మురమండ, దుళ్ల జిల్లా పరిషత్ హైస్కూల్లో 8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు శుక్రవారం ట్యాబులు పంపిణీ చేశారు. మురమండ హైస్కూల్లో హెచ్ఎం బొండాడ సుధ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ అయినవిల్లి రుక్మిణి పలువురు నాయకులు పాల్గొన్నారు. 51 మంది విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేశారు. దుళ్ల హైసూల్లో హెచ్ఎం సంధ్యారాణి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ కొండపల్లి పట్టియ్య, ఉపసర్పంచ్ తోకల శ్రీనివాస్ తదితర నాయకులు పాల్గొని 44 మంది విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేశారు. జగనన్న సురక్ష కార్యక్రమంలో గుర్తించిన విద్యార్థులకు కళ్లజోళ్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒ-2 నాగేశ్వరావు, పలువురు వైసిపి నాయకులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి -సామర్లకోట రూరల్

మాధవపట్నంలో శుక్రవారం అనుమానాస్పద స్థితిలో ఒక వ్యక్తి మృతి చెందాడు. మాధవపట్నం వంతెన సమీపంలో పంట కాలువల మధ్య చెట్టుకు ఒక వ్యక్తి ఉరేసుకొని కనిపించడంతో గ్రామస్తులు పోలీసులకు సమాచారం అందించారు. మృతుడు మాధవపట్నం గ్రామానికి చెందిన దండంగి రాంబాబు (34)గా స్థానికులు గుర్తించారు. రాంబాబుకు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు.

ముగ్గురిపై బైండోవర్ కేసులు

ప్రజాశక్తి - చాగల్లు

మండలంలోని కలవలపల్లికి చెందిన సారా కేసుల్లో పాత నేరస్తులు జొన్న నాగరాజు, జొన్న శివనాగరాజు, సత్య మణికంఠలను బైండోవర్ చేశామని కొవ్వూరు సెబ్ ఇన్‌స్పెక్టర్ విటివివి.సత్యనారాయణ తెలిపారు. వారిని శుక్రవారం తహశీల్దార్ కె.రాజ్యలక్ష్మి ఎదుట హాజరుపరిచామన్నారు.

10 మద్యం సీసాల స్వాధీనం

ప్రజాశక్తి - గోపాలపురం

మండలంలోని రేగులగుంటలో మీసాల రామారావు అనే వ్యక్తి 10 మద్యం సీసాలు అక్రమంగా కలిగి ఉండడంతో అరెస్ట్ చేసి కేసు నమోదు చేశామని ఎస్ఇబి సిఐ డి.సుధ తెలిపారు. మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నామన్నారు. ఈ దాడుల్లో ఎస్ఐ పి.సుధీర్, సిబ్బంది కె.శ్రీకాంత్ పాలుగొన్నారని తెలిపారు. 8 మందిని బైండోవర్ చేశామన్నారు.

20 లీటర్ల సారా స్వాధీనం

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం ఎస్ఇబి ఇంచార్జ్ సిఐ కె.వి స్వామి ఆధ్వర్యంలో శుక్రవారం చంద్రమాంపల్లి గ్రామంలోని సారా స్థావరాలపై నిర్వహించిన దాడుల్లో 20 లీటర్ల సారా స్వాధీనం చేసుకుని వ్యక్తిపై కేసు నమోదు చేశామని ఎస్ఇబి ఎస్ఐ వై.నాగేంద్ర కృష్ణ తెలిపారు. ఈ దాడుల సందర్భంగా సారా కేసులకు సంబంధించి తప్పించుకు తిరుగుతున్న గుర్రంపాలెంకు చెందిన వ్యక్తిని అరెస్టు చేసినట్లు తెలిపారు. సారా కేసుల్లో 19 మందిని బైండోవర్ చేసి తహశీల్దారు కోర్టులో హాజరు పరిచామన్నారు.

పిడిఎస్ బియ్యం వాహనాలు సీజ్

ప్రజాశక్తి-పిఠాపురం

అక్రమంగా తరలిస్తున్న పిడిఎస్ బియ్యం వాహనాలను సీజ్ చేసినట్లు రాజమహేంద్రవరం విజిలెన్స్ సిఐ నాగరాజు ఒక ప్రకటనలో తెలిపారు. తమకు బియ్యం అక్రమంగా తరలిస్తున్నారని అందిన సమాచారం మేరకు స్థానిక సౌగంధి అపార్ట్మెంట్స్ సమీపంలో బడా దోస్త్ ప్లస్ వాహనం, ఎండియు వాహనాన్ని తనిఖీ చేశామన్నారు. బడా దోస్త్‌లో 48 మూటలలో 2410 కేజీలు, ఎండియు వాహనంలో 11 బ్యాగ్ లలో 550 కేజీల బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నామన్నారు. మొత్తం సీజ్ పిడిఎస్ బియ్యం విలువ రూ.1,18,400, రవాణా వాహనాలు రూ.9,00,000 ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో విజిలెన్స్ ఎస్ ఐ, సిబ్బంది, ఎం ఎస్ ఒ, విఆర్వో ఉన్నారు.



కల్వర్టులో దిగబడిన స్కూలు బస్సు

స్కూల్ బస్సుకు తప్పిన ముప్పు

ప్రజాశక్తి -సామర్లకోట రూరల్

సామర్లకోట పట్టణంలో శుక్రవారం విద్యార్థులకు ప్రమాదం తప్పింది. స్థానిక కోలావారి వీధిలో విద్యార్థులను తరలిస్తున్న ప్రైవేట్ పాఠశాల బస్సు శిథిల కల్వర్టు మీదుగా వెళుతుండగా కల్వర్టు ఒక్కసారిగా కూలి పోవడంతో బస్సు గోతిలో దిగబడింది. బస్సులో ఉన్న విద్యార్థులకు ఎటువంటి ప్రమాదం సంభవించలేదు. విద్యార్థులను మరో బస్సులో పాఠశాలకు తరలించారు. అనంతరం మరో వాహనం సహాయంతో బస్సును బయటకు తీసే చర్యలు చేపట్టారు.


పరామర్శిస్తున్న బూరుగుపల్లి తదితరులు

విలేకరి సాయిబాబుకు మాజీ ఎంఎల్ పరామర్శ

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

ఉండ్రాజవరం మండల ప్రజాశక్తి విలేకరి మడిపల్లి సాయిబాబును నిడదవోలు మాజీ ఎంఎల్ఎ బూరుగుపల్లి శేషారావు శుక్రవారం పరామర్శించారు. సాయిబాబు ఇటీవల గుండెపోటుకు గురయ్యారు. వైద్యం అనంతరం చివటంలోని ఇంటికి చేరుకున్నారు. ఆయన్ని శేషారావు పరామర్శించారు. ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకున్నారు. తొందరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆయన వెంట టిడిపి మండల అధ్యక్షులు సింహాద్రి రామకృష్ణ, జెఎస్‌పి మండల అధ్యక్షులు వీరమళ్ల బాలాజీ, ఎంపిటిసిలు వేముల వెంకటసత్యనారాయణ, కాకర్ల కరుణాకర్ నాయకులు ఈడుపుగంటి పాండురంగారావు, ముళ్ళపూడి పాండురంగ తదితరులు ఉన్నారు.

7న పింఛన్ల పంపిణీ

ప్రజాశక్తి - కడియం

కడియం మండలంలో నూతనంగా మంజూరైన పింఛన్లను 217 మందికి ఈ నెల 7న మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ చేతులమీదుగా అందిస్తారని ఎంపిడిఒ కె.రత్నకుమారి తెలిపారు. కడియం జిల్లా పరిషత్ హైస్కూల్లో ఆదివారం మధ్యాహ్నం 2 గంటల నుంచి పింఛన్ల పంపిణీ ఉంటుందన్నారు.

మున్సిపల్ కార్మికుల భిక్షాటన

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

సమస్యల పరిష్కారం కోసం మున్సిపల్ కార్మికులు శుక్రవారం భిక్షాటన చేసి నిరసన తెలిపారు. వారు చేపట్టిన సమ్మె కొనసాగుతోంది. తొలుత రెల్లిపేట నుంచి నగరపాలక సంస్థ కార్యాలయం వరకూ ప్రదర్శన నిర్వహించారు. ఆప్కాస్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, కనీస వేతనం రూ.26 వేలు అమలు చేయాలని, క్యాజువల్ లీవులు అమలు చేయని నినదించారు. కార్మికులను ఉద్దేశించి యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు తాటిపాక మధు మాట్లాడారు. మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం స్పందించట్లేదన్నారు. కార్మికులు సమ్మెకు వెళ్లడానికి రాష్ట్ర ప్రభుత్వమే కారణమన్నారు. కార్మికులు లేక పారిశుధ్యం క్షీణిస్తుందని,ప్రజలు అనారోగ్యానికి గురైతే దానికి బాధ్యత ప్రభుత్వమే వహించాల్సి వస్తుందన్నారు. వెంటనే కార్మికుల డిమాండ్లను నెరవేర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి జిల్లా కన్వీనర్ కుండ్రపు రాంబాబు, సిపిఐ నగర కార్యదర్శి వి.కొండలరావు, నాయకులు రెడ్డి రమణ, ముత్యాలు మురళీకృష్ణ, డి.దుర్గమ్మ, భాగ్యలక్ష్మి, శారద తదితరులు పాల్గొన్నారు.


నిరసన తెలుపుతున్న మున్సిపల్ కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ కార్మికులు

డ్రెయినేజీ నిర్మాణాలను పూర్తి చేయాలి

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

అభివృద్ధి పనుల కారణంగా ప్రజలు, వ్యాపారాలు ఇబ్బంది పడకుండా త్వరితగతిన నిర్మాణాలు పూర్తి చేయాలని కాంట్రాక్టర్లకు, నగర పాలక అధికారులను ఎంపీ మార్గాని భరత్‌రామ్ ఆదేశించారు. శుక్రవారం 35వ వార్డులో 'గుడ్ మార్నింగ్' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. తుమ్మలావ, రజకుల వీధి, అక్కడ నుంచి మెయిన్ రోడ్డు సౌత్ ఇండియా షాపింగ్ మాల్ వరకూ పర్యటించారు. దేవీ చౌక్ వద్ద నిర్మిస్తున్న ప్రధాన డ్రెయినేజీ నిర్మాణ పనులను పరిశీలించారు. వ్యాపారులకు, ప్రజలకు ఎటువంటి ఆటంకం కలగకుండా త్వరితగతిన పనులు పూర్తి చేయాలన్నారు. పోర్లమ్మపేట రజకుల వీధిలో చెత్తను ఎప్పటికప్పుడు తొలగించాలని మున్సిపల్ శానిటేషన్ అధికారులను ఆదేశించారు. నాగదేవి థియేటర్ పక్కన ఆర్యాపురం కో-ఆపరేటివ్ బ్యాంకు వద్ద డ్రెయినేజీ నిర్మాణ పనులు పూర్తి చేసి, వెంటనే డ్రెయినేజీపై శ్లాబ్ వేయాలని కాంట్రాక్టర్‌కు చెప్పారు. ఆయన వెంట క్లస్టర్ ప్రెసిడెంట్ మజ్జి అప్పారావు, వార్డు ఇన్‌ఛార్జి ప్రసాదుల హరినాథ్, వార్డు లీడర్స్ సౌరి నందన్, అసాపు మల్లిబాబు, చందు, గుర్రం అనిల్, బి.హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.


పనులను పరిశీలిస్తున్న ఎంపీ మార్గాని భరత్

జగన్ పాలనలో 'పేదరికానికి' చెక్

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం

రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమం, అభివద్ధి దేశంలో మరెక్కడా అమలు కావడం లేదని ఎంపీ భరత్ రామ్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ద్వైవార్షిక నగదు పంపిణీ కార్యక్రమానికి ఎంపీ భరత్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వివిధ సంక్షేమ పథకాల్లో మిగిలిపోయిన అర్హులైన లబ్ధిదారులకు ఆర్థిక సాయాన్ని సిఎం జగన్ తాడేపల్లిలో బటన్ నొక్కి ప్రారంభించారు. కలెక్టరేట్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఎంపీ పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో పేదరికాన్ని సమూలంగా నిర్మూలించాలన్నదే సిఎం జగన్ సంకల్పమన్నారు. ఇప్పటి వరకూ వివిధ సంక్షేమ పథకాల పేరుతో లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో దాదాపు రూ.3 లక్షల కోట్లకుపైగా నేరుగా జమ చేశారన్నారు. ఇంత పెద్ద మొత్తంలో సంక్షేమ పథకాలు భారతదేశ చరిత్రలోనే ఏ రాష్ట్రంలో అమలు చేయలేదన్నారు. తూర్పు గోదావరి జిల్లాలో 2,705 మంది లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో రూ.4.11కోట్లను జమ చేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత, రుడా ఛైర్మన్ రౌతు సూర్యప్రకాశరావు, చందన నాగేశ్వర్, ఆకుల వీర్రాజు తదితరులు పాల్గొన్నారు.

వెదురుపాకలో 'బాబు ష్యూరిటీ'

ప్రజాశక్తి-గోకవరం

మండలంలో వెదురుపాకలో బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్ సంతకాలతో కూడిన ప్రమాణ కరపత్రాలను టిడిపి నాయకులు ఇంటింటికీ వెళ్లి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడారు. ఎన్నికల ముందు హామీలతో రాష్ట్ర ప్రజలను నమ్మించి గద్దెనెక్కాక జగన్ ఇచ్చిన హామీలను విస్మరించారన్నారు. ఐదేళ్ల పాటు రాష్ట్రాన్ని లూటి చేసి రాష్ట్ర ప్రజలకు తీరని ద్రోహం చేసిందన్నారు. రైతులను, నిరుద్యోగులను, కార్మికులను ఇలా అన్ని వర్గాల వారినీ మోసం చేశారన్నారు. ఇలాంటి ప్రభుత్వాన్ని సాగనంపాలన్నారు. రానున్న ఎన్నికల్లో టిడిపిని గెలిపించలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పిల్ల చంటిబాబు, బత్తుల ఏసుబాబు, గొర్రెల శ్రీను, జి.అప్పలస్వామి, ఎం.నరేంద్ర, ఎం.చందు పాల్గొన్నారు.



ప్రజల ఆర్థికాభివృద్ధికి కృషి

ప్రజాశక్తి - గోపాలపురం

రాష్ట్రంలో ప్రజలు సంక్షేమంగా, ఆర్థికంగా అభివద్ధి చెందాలనే లక్ష్యంతోనే ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నారని ఎంఎల్ఎ తలారి వెంకట్రావు అన్నారు. శుక్రవారం మండలంలోని వేలచింతలగూడెంలో జగనన్న సురక్ష ఫేస్-2 ఉచిత వైద్య శిబిరం సర్పంచ్ గోళ్ల దండియ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. 600 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. 40 మందికి కళ్లజోళ్లు ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడారు. పేదరికంలో ఎవరూ ఉండకూడదనే లక్ష్యంతో ప్రజలకు సంక్షేమ పథకాలను జగన్ అమలు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బిఎస్ఎస్.శ్రీనివాస్, ఎంపిటిసి సభ్యులు సనమండ్ర కొండయ్య, పంచాయతీ కార్యదర్శి సాంబమూర్తి, ప్రజా ప్రతినిధులు, నాయకులు, వైద్యులు పాల్గొన్నారు.

రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన

యు.కొత్తపల్లి : అరబిందో ఫార్మా ఫౌండేషన్ సాయంతో వివిధ గ్రామాల్లో రూ.రెండు కోట్ల వ్యయంతో చేపట్టిన సిమెంట్ రోడ్లు, కమ్యూనిటీ భవనాల నిర్మాణ పనులకు ఎంపీ వంగా గీత, ఎంఎల్ఎ పెండెం దొరబాబు శుక్రవారం భూమి పూజ చేశారు. ఎంపీ వంగా గీత మాట్లాడుతూ సరైన రహదారి సౌకర్యం లేక ప్రజల తీవ్ర అసౌకర్యాన్ని గమనించి ఎంఎల్ఎ దొరబాబు అరబిందో సంస్థ దృష్టికి తీసుకువెళ్లడంతో వెంటనే సానుకూలంగా స్పందించిన సంస్థ డైరెక్టర్లు నిత్యానంద రెడ్డి, శరత్ చంద్రారెడ్డి తమ ఫౌండేషన్ ద్వారా సమస్యను పరిష్కరిస్తున్నారని చెప్పారు. అరబిందో సంస్థ యాజమాన్యానికి ఎంపీ గీత కృతజ్ఞతలు తెలిపారు. జెడ్‌పిటిసి గుబ్బల తులసి కుమార్, ఎంపిపి కారే సుధా శ్రీనివాస్, యండపల్లి సర్పంచ్ శీలం పెద అప్పారావు, జ్యోతుల చక్రబ్బాయి పాల్గొన్నారు

ఉచిత బియ్యం పంపిణీ తనిఖీ

సామర్లకోట రూరల్ : పట్టణంలో పౌర సరఫరాల శాఖ అధికారులు శుక్రవారం రేషన్ షాపులను, ఎండియు వాహనాలను తనిఖీ చేశారు. మండల సివిల్ సప్లయ్ అధికారి కీర్తి ఆధ్వర్యంలో స్థానిక మఠం సెంటర్, వీర్రాఘవపురంలో రేషన్ షాపుల్లో అధికారులు తనిఖీలు చేపట్టారు. కేంద్ర ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న బియ్యం నిల్వలు, వాటికి సభందించి రికార్డులను అధికారులు పరిశీలించారు. ప్రజలకు అందిస్తున్న పోర్టిఫైడ్ బియ్యం నాణ్యత, వాటి వినియోగంపై డీలర్లను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు వార్డుల్లో బియ్యం అందిస్తున్న ఎండియు వాహనం వద్దకు చేరుకుని ప్రజలను అందిస్తున్న బియ్యం, ఇతర సరుకులను పరిశీలించారు. వాహనం ద్వారా ఏయే సరుకులు అందిస్తున్నారో విచారించారు. సరుకుల నాణ్యతను అధికారులు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.

'అవినీతిపరుని చేతిలో కాకినాడ'

ప్రజాశక్తి-కాకినాడ

రాష్ట్రంలో అత్యంత అవినీతిపరుడు చేతిలో కాకినాడ నగరం ఉందని కాకినాడ మాజీ ఎంఎల్ఎ వనమాడి వెంకటేశ్వరరావు అన్నారు. శుక్రవారం కాకినాడలోని పార్టీ జిల్లా కార్యాలయంలో వనమాడి విలేకరులతో మాట్లాడారు. కాకినాడకు సిఎం జగన్ వచ్చి వెళ్లటం వల్ల నగరపాలక సంస్థకు రూ.రెండు కోట్లు వథా అయ్యిందన్నారు. ఎంఎల్ఎ ద్వారంపూడి తన కుటుంబం కోసం మాట్లాడే ముందు అతను ఏర్పాటు చేసుకున్న నూతన కుటుంబం రాబోయే కాలంలో ఎటు సాగుతుందో చూడాలన్నారు. వాలంటీర్లు, పోలీసుల సమక్షంలో ఎందుకు తిరుగుతున్నాడో ద్వారంపూడి చెప్పాలన్నారు. తాను అవినీతి చేశానని విమర్శించే ద్వారంపూడి ఈ నాలుగున్నర సంవత్సరకాలంలో ఎందుకు నిరూపించలేక 'పోయాడో చెప్పాలన్నారు. ద్వారంపూడి చేసిన ప్రతి అవినీతిని సాక్షాలతో సహా నిరూపించానని తెలిపారు.

221 మందికి పింఛన్ల మంజూరు

ప్రజాశక్తి-గోకవరం

గోకవరం మండలంలో జనవరి నుంచి 221 మంది నూతన లబ్ధిదారులకు పింఛన్ల మంజూరయ్యాని ఎంపిపి సుంకర శ్రీవల్లి తెలిపారు. శుక్రవారం ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిడిఒ కె.పద్మజ్యోతి ఆధ్వర్యంలో లబ్ధిదారులకు పింఛన్లు అందించారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడారు. గతంలో మండలంలో 10,828 లబ్ధిదారులకు పింఛన్లు అందాయని, జనవరి నుంచి మరో 221 మందికి పింఛన్లు అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు సుంకర వీరబాబు, వైసిపి మండల కన్వీనర్ పాటి రాంబాబు, వైస్ ఎంపిపి మడికి మైనర్‌బాబు, తంటికొండ సర్పంచ్ బదిరెడ్డి సత్యనారాయణమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఓటు వినియోగంపై డెమో

ప్రజాశక్తి - తాళ్లపూడి

వేసిన ఓటు సరిగా పడిందో లేదో అనే విషయాన్ని డెమో మిషన్ ద్వారా నిర్ధారణ చేసుకోవచ్చుని జోడాల వెంకటేశ్వరరావు తెలిపారు. గజ్జరం గ్రామ సచివాలయం వద్ద ఓటు నిర్ధారణ కోసం ప్రజలకు శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇవిఎం, వివిప్యాట్‌లలో ఓటు వేసిన తరువాత ఎవరికి పడింతో చూసుకునేలా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జోడాల మాట్లాడుతూ ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు మండలంలోని అన్ని గ్రామాల్లో ఈనెల 12వరకూ ఓటు నిర్ధారణ అంశంపై అవగాహన కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ డాక్టర్ గండి రాంబాబు, బూత్ లెవిల్ సిబ్బంది అధికారులు ప్రజలు పాల్గొన్నారు.

యువత క్రీడల్లో రాణించాలి

ప్రజాశక్తి - గోపాలపురం

యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి క్రీడల్లో రాణించాలని జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి దొడ్డిగర్ల సువర్ణరాజు అన్నారు. శుక్రవారం గోపాలపురం జనసేన పార్టీ కార్యాలయంలో మండలంలోని సంజీవపురంలో నిర్వహించే అల్లూరి సీతారామరాజు యూత్ క్రీడా పోటీలకు సువర్ణ రాజు రూ.10వేలు విరాళం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. యువత పోటీల వైపు మొగ్గు చూపడం అభినందనీయమన్నారు. ట్రైబల్ ప్రాంతమైన సంజీవపురం పంచాయతీలో యువత చైతన్యవంతులు కావాలన్నారు. అన్ని రంగాలలో ముందుండాలన్నారు. ఈ కార్యక్రమంలో పోసిన గణపతి, వి.రామలీలాధర్, రవి, సోమరాజు, శాంత, రమేష్, అల్లూరి సీతారామరాజు యూత్ సభ్యులు పాల్గొన్నారు.

మాట నిలబెట్టుకున్న ముఖ్యమంత్రి
ఎంఎల్ఎ శ్రీనివాస్‌నాయుడు

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పింఛను దారులకు ఇచ్చిన మాట ప్రకారం రూ.3వేలకు పెంచి మాట నిలబెట్టుకున్నారని ఎంఎల్ఎ జి.శ్రీనివాస్‌నాయుడు అన్నారు. శుక్రవారం ఉండ్రాజవరం నెంబర్-1 పాఠశాలలో పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. పింఛన్లను, ఎనిమిదో తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లను ఆయన పంపిణీ చేసి మాట్లాడారు. అన్ని రంగాల ప్రజలకు మేలు చేకూరే పథకాలను సిఎం జగన్ అమలు చేస్తున్నారనానరు. ఈ కార్యక్రమంలో ఎంపిపి పాలాటి యల్లారీశ్వరి, జడ్‌పిటిసి సభ్యులు నందిగం భాస్కరరామయ్య, వైస్ ఎంపిపి, జిల్లా వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్, మండల కన్వీనర్, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

'రానున్నది టిడిపి, జనసేన ప్రభుత్వమే'

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

రానున్నది టిడిపి, జనసేన ఉమ్మడి ప్రభుత్వమేనని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి బూరుగుపల్లి శేషారావు అన్నారు. శుక్రవారం సత్యవాడలో బాబు ష్యూరిటీ భవిష్యత్‌కు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా శేషారావు మాట్లాడారు. వైసిపి ప్రభుత్వంలో ప్రజలు నానా ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ఈ ప్రభుత్వాన్ని సాగనంపాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు సింహాద్రి రామకృష్ణ, ఎంపిటిసి సభ్యులు కాకర్ల కరుణాకర్, జెఎస్‌పి మండల అధ్యక్షులు వీరమళ్ల బాలాజీ, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

456 మందికి వైద్య సేవలు

ప్రజాశక్తి - సీతానగరం

కాటవరం, బొబ్బిల్లంక గ్రామాల్లో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరంలో 456 మందికి వైద్యపరీక్షలు నిర్వహించారు. 25 మందికి ఎంపిపి జ్యోత్స్న, వైసిపి నాయకులు గంటా శ్రీనివాస్, మండల కో కన్వీనర్ కరుటూరి శ్రీహరిబాబు కళ్లజోళ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ రమేష్, జగనన్న ఆరోగ్య సురక్ష కో-ఆర్డినేటర్ జి.శ్రీనివాస్, వైస్ ఎంపిపి సత్యం మదన్‌మోహన్‌బాబు, డాక్టర్ ఏసురాణి, డాక్టర్ చైతన్య, సిహెచ్ఒ వెంకటరత్నం, ఎంపిహెచ్ఇఒ రాయుడు తదితరులు పాల్గొన్నారు.

అంగనవాడీలకు అండగా జనసేన పార్టీ

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

అంగన్‌వాడీలకు అండగా జనసేన పార్టీ ఉంటుందని జనసేన నాయకులు తెలిపారు. శుక్రవారం ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన కార్యక్రమంలో పలువురు జనసేన నాయకులు మాట్లాడారు. అంగన్‌వాడీల సమస్యలను తక్షణం పరిష్కరించాలని, లేకుంటే అంగన్‌వాడీలతో కలిసి ఉద్యమిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి యామన నారాయణ గౌడ్, జిల్లా కార్యదర్శి బీర ప్రకాష్, రూరల్ మండల అధ్యక్షులు చప్పా చిన్నారావు, ఉపాధ్యక్షులు మట్టపర్తి నాగరాజు, నాయకులు కె.రాజేస్, ఎ.వెంకటరమణ పాల్గొన్నారు.

కోడిపందేలు నిర్వహిస్తే చర్యలు

ప్రజాశక్తి - పెరవలి, గోపాలపురం

కోడి పందేలు నిర్వహిస్తే చర్యలు తప్పవని తహశీల్దార టి.రాజేశ్వరి హెచ్చరించారు. కోడిపందేల నిషేధంపై తహశీల్దార్ కార్యాలయంలో మండల స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. సంక్రాంతి పండుగ సందర్భంగా గ్రామాల్లో కోడి పందేలు, ఇతర జూదాలను నిర్వహిస్తే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకొంటామన్నారు. బరెలు ఏర్పాటు చేయకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ సింగంశెట్టి రమేష్, డిప్యూటీ తహశీల్దార్ కనకదుర్గ రెవెన్యూ అధికారి పావని తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న తహశీల్దార్ రాజేశ్వరి

గోపాలపురం : సంక్రాంతి సంబరాల్లో కోడిపందాలు, గుండాట వంటి జూదాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పని తప్పవని ఎంపిడిఒ బిఎస్ఎస్ శ్రీనివాస్ హెచ్చరించారు. శుక్రవారం తహశీల్దార్ కార్యాలయంలో మండల అధికారులు, పోలీసుల సిబ్బందితో సమావేశం నిర్వహించారు. జూదాల అదుపునకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో డిపి కృష్ణ, ఎఎస్ఐ శోభనాద్రి, పంచాయతీ కార్యదర్శులు, గ్రామ రెవెన్యూ అధికారులు, సచివాల సిబ్బంది పాల్గొన్నారు.

యానాం వార్తలు

బిల్లులు రాక ఆర్థిక ఇబ్బందులు

ప్రజాశక్తి - యానాం

ప్రజా పనుల శాఖ, మున్సిపాలిటీల్లో అనేక పనులు చేసి బిల్లులు రాక ఆర్థికపరమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని యానాం కాంట్రాక్టర్స్ అసోసియేషన్ సభ్యులు ఆర్ఎఒ మునిస్వామిని కలిసి శుక్రవారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిడబ్ల్యుడి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ 2023 నవంబర్ 12న పుదుచ్చేరికి బదిలీ అయ్యారని, కానీ ఇప్పటివరకు యానాంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ లేక కాంట్రాక్ట్ చేసిన పనులకు బిల్లులు రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. జూనియర్ ఇంజనీర్లు,అసిస్టెంట్ ఇంజనీర్లు బిల్లులు సిద్ధం చేయకపోగా నిధులు లేవని చెబుతున్నరన్నారు. కొత్త టెండర్లు లేవని, టెండర్లకు పిలవకపోతే కేటాయించిన నిధులు వెనక్కి వెళ్లిపోతాయన్నారు. రెగ్యులర్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌ను నియమించి బిల్లులు విడుదల చేయాలని కోరారు.

ఓటర్ల తుది జాబితా విడుదల

ప్రజాశక్తి - యానాం

యానాం నియోజవర్గానికి సంబంధించి తుది ఓటర్ల జాబితాను ఆర్ఎఒ ఛాంబర్‌లో శుక్రవారం వివిధ రాజకీయ పార్టీల నాయకుల సమక్షంలో ఆర్ఎఒ మునిస్వామి శుక్రవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలో పార్లమెంట్ ఎన్నికల జరగనున్న నేపథ్యంలో భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఓటర్ల జాబితాలో తప్పొప్పులు సవరించారన్నారు. ఓటరు నమోదు కార్యక్రమాలు దిగ్విజయంగా పూర్తయ్యాయని తెలిపారు. ప్రజల కోసం ఎన్నికల ఆఫీసుల్లో ఈ నెల 5 నుంచి 13 వరకు ప్రదర్శిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్నా డిఎంకె అధ్యక్షుడు మంచాల సత్య సాయికుమార్, ఎన్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లాడి సామ్యూల్ పాల్గొన్నారు.

శాస్త్రీయ దృక్పథం ప్రచారంలో జెవివి కృషి

ప్రజాశక్తి - యానాం

శాస్త్రీయ దక్పథం ప్రచారంలో జన విజ్ఞాన వేదిక చేస్తున్న కృషి అభినందనీయమని విద్యాశాఖ అధికారి పంపన లక్ష్మణ ప్రవీణ్ అన్నారు. శుక్రవారం స్థానిక మహాత్మా గాంధీ బాలుర పాఠశాలలో యానాం కమిటీ అధ్యక్షుడు ఆనాల వీరభద్రరావు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. యానాం కమిటీ ప్రతి సంవత్సరం చెకుముకి సైన్స్ సంబరాలు, శాస్త్రీయ ఆలోచన పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నందుకు అభినందనలు తెలిపారు. అనంతరం జెవివి ప్రచురించిన భారతీయ శాస్త్రవేత్తల 2024 సంవత్సరపు క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. జె.సత్యనారాయణ, కె.వి.వి. సత్యనారాయణ, కాశి జానకి రాముడు, దంగేటి త్రిమూర్తులు, కె.సుబ్బారావు, పి.సిద్ధార్థ కుమార్, రీజెన్సీ స్కూల్ ఉపాధ్యాయుడు నాగేంద్ర, వివేకానంద ఉపాధ్యాయిని అశ్విని, ఎం.జి.జి.బాయ్స్ స్కూల్ ఉపాధ్యాయిని మీనా కుమారి తదితరులు పాల్గొన్నారు.

జగన్ ఆటలు ఇక సాగవు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

ముఖ్యమంత్రి జగన్ ఆటలు ఇకపై రాష్ట్రంలో సాగబోవని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఆదిరెడ్డి శ్రీనివాస్, జనసేన పార్టీ రాజమండ్రి సిటీ ఇన్‌ఛార్జ్ అత్తి సత్యనారాయణ అన్నారు. 9వ డివిజన్‌లో మాజీ కార్పొరేటర్, టిడిపి తెలుగు మహిళ నగర అధ్యక్షురాలు కోసూరి చండీప్రియ ఆధ్వర్యంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి కాశి నవీన్ కుమార్, రాజమండ్రి పార్లమెంట్ కమిటీ ఉపాధ్యక్షులు మజ్జి రాంబాబు, జనసేన పార్టీ నగర అధ్యక్షులు వై.శ్రీను తదితరులతో కలిసి బాబు భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ వెళ్లి టిడిపి మేనిఫెస్టోను వివరించారు. ఈ సందర్భంగా ఆదిరెడ్డి శ్రీనివాస్, అత్తి సత్యనారాయణ మాట్లాడారు. ఎన్నికల ముందు 'నేను ఉన్నాను, నేను విన్నాను' అని చెప్పి గెలిచిన తరువాత సిఎం జగన్ అందర్నీ మోసం చేశారన్నారు. సమస్యలను పక్కన పెట్టి 'ఆడుదాం ఆంధ్ర'ను నిర్వహించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. దీని కోసం వృథాగా రూ.100 కోట్లు ఖర్చు పెడుతున్నారన్నారు. వైసిపి ప్రభుత్వం ప్రజలకిచ్చిన హామీలను నెరవేర్చడంలో ఘోరంగా విఫలమైందన్నారు. కార్మికులు సమ్మెతోరోడ్డున పడినా పట్టించుకోవట్లేదన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.